# నేటి ప్రస్థానం

తెలుగు దిన పత్రిక

APTEL/2013/54506

ఎడిటర్: ఐతగోని రాఘవేంద్ర | మంగళవారం, 22 ఏప్రిల్ 2025 | సంపుటి: 12 | సంచిక: 38 | పేజీలు: 4 | వెల:10/-



**రిపోర్టర్స్ కావలెను**

నిజాలు నిర్భయంగా రాసే సత్తా ఉండి.. ఎలాంటి భయం.. పక్షపాతం అన్నది లేకుండా ఉన్నది ఉన్నట్లు రాయగలిగే రిపోర్టర్లు కావలెను. మీలో ఈ సత్తా ఉంటే కింది నెంబర్లకు రెజ్యూమో పంపండి.

**95150 34555**

**84979 20544**




# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన ప్రపంచనేతలు
- ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటి కన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మిగతా 2 లో



# ధరణి గులాబీదైతే.. భూ భారతి పేదలది..

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



వివరాలు 2 పేజీలో..

# అసలును పోలిన నకిలీ నోట్లు



02

**అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ**

మార్కెట్‌లోకి భారీగా ఫేక్ 500 నోట్లు వచ్చినట్లుగా కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఫేక్ నోట్లు ప్రింట్ చేసిన వారు ఓ తప్పు చేశారని తెలిపింది. ఈ నకిలీ నోట్లను గుర్తించడం కష్టంగా ఉంటుందని చెలామణి చేసేటప్పుడు పరిశీలనగా చూడాలని కోరింది.

# అంబేద్కర్ అందరివాడు

కొందరికే పరిమితం చేయడం తగదు.. కేంద్రమంత్రి బండి సంజయ్



02






# ప్రమోషన్ అక్రమం.. హోదా కల్పితం


## ఎస్సీ కార్పొరేషన్ లో రాజ్యమేలుతున్న ప్రమోషన్ల దందా!

02

- అనర్హులకు ఈడీలుగా ప్రమోషన్లు
- 212 జీవోకు వ్యతిరేకంగా నియామకాలు
- డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ దందా
- లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు..
- ప్రభుత్వ నిబంధనలు, హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఇద్దరు ఉద్యోగులకు అందలం
- తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టారాజ్యం!
- ప్రభుత్వ ఆమోదం రానేలేదు.. గ్రీన్ ఇంక్ సంతకాలు, హైర్ వెహికిల్స్ వాడకం..
- చైర్మన్ ఆదేశాలు తుంగలో తొక్కి, దళితుల సొమ్ముతో అధికారుల ఎంజాయ్!

ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు ఉన్నది ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్నతాధికారుల తీరు. చేతు తడిపితే చాలు అనర్హులకు అందలమెక్కించడానికి సిద్ధమవుతారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేయడం, 212 జీవోను సైతం తొక్కిపట్టడమే కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. కోర్టు తీర్పును సైతం దిక్కరించే స్థాయికి నిర్ణయాలు తీసుకుంటున్నారంటే.. వారి లాబీయింగ్ ఏస్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతోంది. అనర్హులకు ఈడీలుగా ప్రమోషన్లు కల్పించేందుకు ప్రభుత్వానికి ఫైల్ పంపారు. అటువైపు నుంచి ఉత్త ర్వులు రాకముందే.. ఇటు వీరు చేయాల్సిన పనులు చేసేసుకున్నారు. కుర్చీతో పాటు కారు సైతం అదే హెూదాలో వాడుతున్నారని కార్పొరేషన్ ఉద్యోగులే పేర్కొనడం గమనార్హం.

- నేటి ప్రస్థానం, హైదరాబాద్:





# ధరణి గులాబీదైతే.. భూ భారతి పేదలది..

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**నల్లగొండ, నేటి ప్రస్థానం:** గులాబీ నేతల కోసం ఆనాటి ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొస్తే.. ఈ నాటి ప్రజాప్రభుత్వం భూ భారతి తీసుకొచ్చిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూ భారతి ద్వారా భూ సమస్యలపై శాశ్వత పరిష్కారం లభించడం ఖాయమన్నారు. ధరణి పోర్టల్ తెచ్చిన ఆనాటి ప్రభుత్వం అటవీ భూములను కబ్జా చేసిందన్నారు. అర్హులకు అసైన్డ్, డీ ఫాం భూములకు పట్టాలు అందజేస్తామన్నారు. మే ఒకటో తేదీ నుంచి నల్లగొండ జిల్లాలోని మండలాన్నిపైలెట్‌గా ఎంపిక చేస్తామని.. జూన్ 2 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. అన్ని రెవెన్యూ గ్రామాలకు పాలనాధికారులను నియమిస్తామని.. రైతులను ఇబ్బంది పెడితే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్క రైతుకు భూ ఆధార్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ఆదుకోవాలి

## ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల, నేటి ప్రస్థానం:** ఆరుగాలం కష్టపడి పండించి నష్టపోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే విజయుడు డిమాండ్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలో ఆదివారం రాత్రి కురసిన అకాల వర్షానికి కల్లాలలో ఆరబెట్టిన మిరప పంట తడిసి ముద్దయిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు మానవపాడుకి చేరుకుని రైతులను పరామర్శించి తడిసిన మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తడిసిన మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు...

## కొందరికే పరిమితం చేయడం తగదు.. కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, నేటి ప్రస్థానం:** అంబేద్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

# ప్రమోషన్ అక్రమం.. హోదా కల్పితం

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కో-ఆపరేటివ్ డేవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎస్సీ కార్పొరేషన్)లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల బుద్ధి ఇంకా మారడం లేదు. గత ఫిబ్రవరి 20న ఈ కార్యాలయ జనరల్ మేనేజర్ బొప్పూరి ఆనంద్ కుమార్ ను రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగి సరిగ్గా రెండు నెలలు గడువక ముందే ఇక్కడ మరో అవినీతి బాగోతానికి అధికారులు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




వివరాల్లోకి వెళితే, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్లానింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) గా పని చేస్తున్న కె.బ్రహ్మాచారి, యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ (జిల్లా కార్యాలయం)లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) విధులు నిర్వహిస్తున్న జి.శ్యాంసుందర్ ఇరువురికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా (ఈడీ) పదోన్నతులు కల్పిస్తూ, డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) (ప్రమోషన్ల ఫైల్ నంబర్ %రూ%1/60/2020) ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ఎస్సీ డెవలప్ మెంట్ శాఖను పర్యవేక్షిస్తున్న అప్పటి ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపినట్లు తెలుస్తోంది.

అయితే ఈ ఇద్దరూ మొదట నల్లగొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో డైలీ వేజ్ క్రింద సెక్షన్ రైటర్లుగా నియామించిన తొలినాళ్లలోనే నాటి ప్రభుత్వ జీవో ఎం.ఎస్ నంబర్ 212 తేదీ 22-4-1994ను పరిశీలిస్తే వీరిద్దరూ నాటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డైలీ వేజ్ నుంచి రెగ్యులర్ సర్వీస్ లోకి తీసుకోవడానికి అప్పటికే ఇరువురికి కూడా ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి కాకపోవడం, వీరు నిర్వహిస్తున్న సెక్షన్ రైటర్ అనే ఉద్యోగం ప్రభుత్వ సాంక్షన్ పోస్ట్ కూడా కాదనీ సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. నాటి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు వ్యక్తిగతంగా సృష్టించుకున్న సెక్షన్ రైటర్ అనే ఉద్యోగానికి సంబంధిత 212 జీవో ప్రకారం ప్రభుత్వ ఫైనాన్స్ విభాగం నుంచి వీరికి ఎలాంటి క్లియరెన్స్ లు ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో చేసేది ఏమీ లేక ఈ ఇద్దరు ఉద్యోగులతో పాటు మరో ముగ్గురు సైతం ఇదే రకం ఉద్యోగం నిర్వహిస్తూనే ఈ మధ్యలోనే ఆ ముగ్గురు రిటైర్మెంట్ అయ్యారని సమాచారం.

గతంలో ఈ ఇద్దరు ఉద్యోగులు తమను జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలని హైకోర్టును సంప్రదించగా, వీరిని జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగానికి కూడా ప్రమోట్ చేయడానికి వీలులేదని 2007లో నాటి నల్లగొండ జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ అయిన విజయానంద్ ఐఏఎస్ హైకోర్టులో వీరికి వ్యతిరేకంగా అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. కలెక్టర్ అఫిడవిట్ అనుసరిస్తూ హైకోర్టు వీరి కేసును కొట్టివేసింది. ఆ తర్వాతి కాలం అనంతరం వీళ్ల ప్రమోషన్ల దందా జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుంచి మొదలై, ప్రస్తుతం వీరి ప్రస్థానం నేడు అక్రమంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ప్రమోషన్ పొందే స్థాయికి చేరుకుంది.

## డీపీసీలో ఇంత నిర్లక్ష్యమా?

ఒక ప్రభుత్వ ఉద్యోగికి పదోన్నతి కల్పిస్తున్నప్పుడు ప్రతి శాఖలో డీపీసీ ఉంటుంది. ఈ ప్రమోషన్ కమిటీలో సుమారు ఆరుగురు ఇతర శాఖలకు చెందిన అధికారుల బృందం పరిశీలనలో ఈ కమిటీ ప్రభుత్వ నిబంధనలు అన్నిటినీ కసరత్తు చేసిన అనంతరం తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. ఈ కమిటీకి చైర్మన్ గా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ దే పూర్తి బాధ్యతగా నిర్వహిస్తారు. తన సొంత శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు అక్రమ మార్గాన ఇంత దూరం రావడమే శాఖ పరమైన పెద్ద పొరపాటు. గత సర్వీస్ రికార్డులు, జీవోలు, సంబంధిత కోర్టు కేసులు, ఇవన్నీ పరిశీలనకు తీసుకోకుండానే అవలీలగా ఈ ఇద్దరు ఉద్యోగులకు ఈడీలుగా ప్రమోట్ చేస్తూ ఏకగ్రీవంగా ఆరుగురు అధికారుల బృందం ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫార్సు చేయడం వెనుక పెద్ద తతంగమే జరిగినట్లుగా ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. ఈ ప్రమోషన్ల దందా వెనుక పది లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## చైర్మన్ ఆదేశాలు తుంగలో తొక్కి!

కార్పొరేషన్ లో జరిగిన ఈ తంతు ఇలా ఉండగానే అక్రమంగా డీపీసీ తీర్మానం ముఖ్యమంత్రి కార్యాలయానికి ఇలా పంపుకున్నారో లేదో, ప్రభుత్వము నుంచి ఇంకా ఆమోదం రాకుండానే అప్పుడే ఈ అధికారులు ఈడీ స్థాయి హోదాలో ఎస్సీ కార్పొరేషన్ సొమ్మును ఎంజాయ్ చేయడం మొదలుపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రీన్ ఇంక్ సంతకాలు, హైర్ వెహికిల్స్ వాడుతున్నట్లు తెలుస్తోంది. తన కార్పొరేషన్ లో జరుగుతున్న ఈ అక్రమ ప్రమోషన్ల వ్యవహారాలు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం దృష్టికి రావడంతో ఆయన విచారణ చేయడానికి ప్రయత్నిస్తే, కార్పొరేషన్ అడ్మినిస్ట్రేషన్ లో వేలు పెట్టడానికి అధికారాలు లేవని చైర్మన్ ప్రీతంకు మేనేజింగ్ డైరెక్టర్ అడ్డు తగులుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమ ప్రమోషన్ల దందా వెనకాల ఒక ఐఎఫ్ఎస్, ఇద్దరు ఐఏఎస్ లు చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

## ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల

## సంతాపం తెలిపిన ప్రపంచనేతలు

## ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 :** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటి కన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వ యంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## 8మంది మావోయిస్టుల మృతి

**రాంచీ, ఏప్రిల్ 21 :** జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# అసలును పోలిన నకిలీ నోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామ-ణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు- అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.



# కఫం కరిగించుకుందాం..
## ఊపిరి తీసుకుందాం!!

మన శ్వాసలో ఉన్న ఉచ్ఛ్వాస నిశ్వాసాలే మనం జీవించి ఉన్నామనడానికి నిదర్శనం. అవి సాఫీగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉన్నామని అర్థం. అయితే ఊపిరితిత్తుల్లో చాలా కారణాల వల్ల కఫం ఏర్పడుతుంది. టీబీ, దగ్గు, ఉబ్బసం, ఆయాసం వల్ల కఫం ఏర్పడుతుంది. అలా కాకుండా మామూలుగా వానకాలంలో చల్లదనం వల్ల, ఎండాకాలంలో ఆకస్మాత్తుగా వచ్చే వానల మూలంగా దగ్గు, పడిశం, తుమ్ములు వచ్చి ఊపిరితిత్తుల్లో కఫం ఏర్పడుతుంది. దీని వల్ల శ్వాస ఇబ్బందులు తలెత్తి అనారోగ్య సమస్యలతో సతమతం అవుతాం.

- నేటి ప్రస్థానం, ఫీచర్ ఇన్‌చార్జి



### కఫాన్ని ఇలా తొలగించుకుందాం..

- లవంగం, అల్లం కలిపి కషాయం చేసి వడగట్టి తాగాలి. ఈ కషాయం నోట్లోని బ్యాక్టీరి యాను చంపుతుంది. కఫాన్ని కరిగిస్తుంది.
- ఉదయాన్నే గోరువెచ్చని నీటితో నిమ్మరసం తయారు చేసి అందులో తేనె కలిపి తాగాలి.
- పైనాపిల్, కాన్‌బెర్రి జ్యూస్ తాగాలి.. పుదీనా ఆకులు నమిలి మింగాలి.
- రెండు టీ స్పూన్ల అల్లం రసం తాగితే ఎంతో ఉపశమనం ఇస్తుంది.
- పసుపు పొడిని నీటిలో వేసుకొని తాగాలి. కొద్దిగా పసుపును మింగాలి.
- గోరు వెచ్చని నీటిలో యూకలిప్టస్ ఆయిల్ వేసి ఆవిరి పట్టుకోవాలి.
- చాతీపై ఆముదాన్ని మర్దన చేస్తే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది.
- పొగ తాగడం.. గుట్కాలను తినడం మానేయాలి.
- ద్రాక్షరసంతో కఫం త్వరగా బయటికి వస్తుంది.
- నిమ్మచెక్క, ఉప్పు, మిరియాల పొడి చప్పరిస్తూ ఉండాలి.
- వేడి పాలల్లో పసుపు మిరియాల పొడి కలుపుకొని తాగాలి.
- మసాలా దినుసులు అంటే లవంగం, యాలకులు, దాల్చిన చెక్క లాంటివి వేడి చేసి పొడిగా మార్చి గోరు వెచ్చని నీటిలో వేసుకొని తాగాలి.
- నూనెలో వేయించిన పదార్థాలు, అతి చల్లని పానీయాలు అసలే తీసుకోకూడదు.
- వాయు ముద్ర వేసి ప్రతిరోజు 15 నుంచి 20 నిమిషాలు ప్రాణాపాయం, మెడిటేషన్ చేయాలి.
- ప్రతిసారి గోరువెచ్చని నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి.



# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట


### ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కంప్లయింట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు సోమవారం తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

# ఉద్యోగాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం

### గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి
### మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం భట్టి

**ఖమ్మం, నేటి ప్రస్థానం:** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామక పత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు.



5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటు-ంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా చూసుకోవాలన్నారు.




# చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం



- ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 :** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది. నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టుకోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# సమాజాభివృద్ధిలో సామాజిక పరిశోధనలే కీలకం

## ప్రభుత్వపాలన రిటైర్డ్ ప్రొఫెసర్ కిష్టయ్య



**నేటి ప్రస్థానం, వరంగల్ :** సమాజాభివృద్ధిలో సామాజిక పరిశోధనలే కీలకంగా మారుతాయని ప్రభుత్వ పాలన రిటైర్ ప్రొఫెసర్ కిష్టయ్య తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరుగనున్న రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం లో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రారంభ సమావేశం లో అయన పాల్గొని మాట్లాడారు. సామాజిక శాస్త్ర పరిశోధనలో పరిశోధకులు సామాజిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని, క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో వాస్తవికతను ప్రతిబింబించాలని విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనానికి పూనుకోవాలని సూచించారు. సామాజిక సమస్యలకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. మెత్తడాలజీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి పెరమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 21:** విద్యా సంస్థల సమీపాల్లో నిషేధిత ఈ-సిగరెట్లు-, వేప్స్ విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో , హైదరాబాద్ సిటీ-పోలీసులతో కలిసి అరెస్ట్ చేసింది. ఈ ముఠా చిన్నారులు, యువతపై లక్ష్యంగా ఈ ఉత్పత్తులను విక్రయిస్తోంది. సాదిక్ లలాని, అనిల్ లలాని అనే సోదరులు, నాంపల్లి ప్రాంతంలో నివసిస్తూ, ఆయ గ్రూప్ ద్వారా 500 మందికి పైగా సభ్యులకు ఈ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ప్రొమోట్ చేసి విక్రయించేవారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా కొత్త స్టాక్ వచ్చినప్పుడల్లా ప్రకటనలు పెట్టేవారు. వినియోగదారులు వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు వాలెట్, బ్యాంక్ మార్గాల్లో డబ్బులు పంపించేవారు. ఈ ముఠాకు న్యూఢిల్లీలోని అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు సరఫరాదారులుగా పనిచేస్తున్నారు. భారీ మొత్తాల కోసం హవాలా మార్గాలు కూడా ఉపయోగించేవారు. ర్యాపిడో, ఉబర్, ఉఃుఉఈ ద్వారా డెలివరీ చేసేవారు. చదువుతున్న 13 మంది మైనర్లు ఈ ముఠా ఖాతాదారులుగా గుర్తించబడ్డారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. అలాగే, 400 మందికి పైగా వినియోగదారులు ట్రాన్సాక్షన్ల ద్వారా గుర్తించబడ్డారు. 7 కార్టన్ బాక్సుల్లో 1217 పీస్‌లు స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 25 లక్షలు. అదనంగా రూ.18,440, 225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఊఈఆ-2019, ఈక్షిఆ-2003, జువెనైల్ జస్టిస్ యాక్ట్-2015 క్రింద కేసు నమోదు అయింది. డిటిడిసి, ఉబర్, ర్యాపిడోలపై కూడా నిర్లక్ష్యానికి సంబంధించి చర్యలు తీసుకోనున్నారు.

# వాహనాలకు కలర్ స్టిక్కర్లు తప్పనిసరి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** ఢిల్లీ నగరంలో రవాణ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మోటర్ వెహికల్ చట్టంలోన నిబంధనల ప్రకారం ఇంధన రకాన్ని సూచించే కలర్ కోడెడ్ స్టిక్కర్లు వాహనాలకు తప్పనిసరగా అంటించాలని లేని పక్షంలో భారీ జరిమానా ఉంటుందని వెల్లడించింది. ఈ నిబంధన పాటించని వాహనదారులపై రూ.5వేలు జరిమానా విధిస్తారని తెలిపింది. 2012-13లో ప్రవేశపెట్టబడిన హై సెక్యూరిటీ- రిజిస్ట్రేషన్ ప్లేట్‌లో భాగంగా ఈ స్టిక్క్లరులు అతికించాలి. ఈ స్టికర్ లేని వాహదారులకు జరిమాన విధించడమే కాక పొల్యూషన్ సర్టిఫికెట్ కూడా పొందలేరు. నిబంధనల ప్రకారం డీజిల్ వాహనాలకు నారింజ రంగు, పెట్రోల్ సిఎన్‌జిలకు నీలం రంగు, మిగిలిన వాహనాలకు బూడిద రంగు స్టిక్కర్లు అంటించాలి.

# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి వెయ్యి తార్పాలిన్లను ఇప్పించాలి

**నేటి ప్రస్థానం, చౌటుప్పల్:** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి 1000 తార్పలిన్ కవర్లు మంజూరు చేయాలని కోరుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సోమవారం అసిస్టెంట్ కలెక్టర్ జీ విరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. టార్పలిన్ కవర్ లేకపోవడం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. గోనె సంచులను కూడా అందజేయాలని కోరారు. ఆయన వెంట వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్లు ఎండీ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, నాయకులు, రాజు గౌడ్. మొగుదాల రమేష్ గౌడ్ కాసార్ల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



# తెలంగాణను కాపాడుకోవడమే లక్ష్యం

- కేసీఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**ఖమ్మం, ఏప్రిల్21 :** తెలంగాణను కాపాడటమే బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్‌ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్‌ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్‌ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్‌ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్‌ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు- పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# హైదరాబాద్‌లో దారుణం

## భర్తను కరెంట్ షాక్‌తో చంపిన భార్య



**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. భర్తతో విసిగిపోయిన భార్య కరెంట్ షాక్ ఇచ్చి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని పూడ్చి పెట్టింది. నేరం నుంచి తప్పించు కునేందుకు ప్లాన్ చేసింది. కానీ, బంధువులు అనుమానంతో వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. కొన్నాళ్లుగా విడిగా ఉంటున్నారు. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను లేకుండా చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది. ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపేశారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# రెండు కార్లు ఢీ.. ముగ్గురి మృతి



**కౌడిపల్లి, నేట ప్రస్థానం:** రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గేట్ వద్ద చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో కారులో చిన్నారులు సహా 9 మంది ప్రయాణిస్తున్నారు. హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌కు చెందిన ఈ కుటుంబం కొల్చారం దర్గాలో నిద్ర కోసం వస్తుండగా, ఈ ఘటన జరిగింది. ఇందులో ఆరుగురికి తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో అలీ(45), అజీబేగం(40) దంపతులు, ఏడాది బాలుడు ఉన్నారు.

# రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించండి

## అంబేద్కర్, రోహిత్ వేముల ఎదుర్కొన్న వివక్ష మరెవరూ ఎదుర్కోకూడదు

## సీఎం రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ లేఖ

**ఢిల్లీ, నేటి ప్రస్థానం:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్ధాంతరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పిట్టల దొర, కేటీఆర్ తుపాకీ రాముడని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులతో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. రజతోత్సవాలు బీఆర్‌ఎస్ పార్టీకా, టీఆర్‌ఎస్ పార్టీకా అని ప్రశ్నించారు. రజతోత్సవ బ్యానర్‌లో బీఆర్‌ఎస్ అని ఉంటుందా.. టీఆర్‌ఎస్ అని ఉంటుందా అని నిలదీశారు. కేటీఆర్ మళ్లీ చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలను స్మరించుకున్నారని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఏముందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి చేసేదేముందని ప్రశ్నల వర్షం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కురిపించారు. తుపాకీ రాముడు కేటీఆర్ బాధ ఏంటో అర్థం కావడం లేదన్నారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్

# మూడ్రోజులు మద్యం షాపులు బంద్

**హైదరాబాద్, నేటి ప్రస్థానం :** నగరంలోని మందుబాబులకు ఇది షాకింగ్ న్యూస్. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకూ మద్యం అమ్మకాలు బంద్‌అయ్యాయి. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు మూసి వేయాలని పోలీసులు అదేశాలు జారీ చేశారు. తిరిగి బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న మద్యం అమ్మకాలు.. శుక్రవారం ఆగిపోనున్నాయి. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ కారణం మళ్లీ అన్ని మద్యం షాపులు బంద్ అవుతాయి.




# తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

**హైదరాబాద్, నేటి ప్రస్థానం :** ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.